CAREERINDIA

SET – 4

Series : HRK/C

Code No. **11**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# SUMMATIVE ASSESSMENT – II

## తెలుగు

## TELUGU

www.careerindia

*సమయం : **3** గంటలు]* *[మొత్తం మార్కులు : **90***

*Time allowed : **3** hours]* *[Maximum marks : **90***

*The Question Paper is divided into **four** sections :*

| | | | |
|---|---|---|---|
| Section A | : | Reading Comprehension | **12** marks |
| Section B | : | Writing | **18** marks |
| Section C | : | Grammar | **20** marks |
| Section D | : | Literature | **40** marks |

CAREERINDIA

## విభాగం – ఎ

1. కింది గద్యాంశం చదివి, దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఎన్నుకొని రాయండి : **6 × 2 = 12**

అవసరాల తరువాతి స్థానమే ఆనందానిది అనేది నిర్వివాదాంశం. కళాభ్యాసం, కళాభ్యుదయం, కళానైపుణ్యాన్ని గ్రహించి ఆనందించడం ఈ మూడింటిలో ఏదో ఒకటైనా లేని జీవితంలో వెలితి కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. అది మాధుర్యం లేని పాట, లావణ్యం లేని నాట్యం. ఏపనైనా అందంగా చేస్తే అది కళే. ఆనందానికి కళలకు అవినాభావ సంబంధం ఉంది. సంగీతం, కవిత్వం, చిత్రలేఖనం, శిల్పం, నాట్యం అనేవి లలిత కళలు. కళల కోసమే కళాశాలలు ఏర్పడ్డా అవి శాస్త్రాలను కూడా బోధించాయి. వీటికి సాంకేతిక విద్యలు తోడయ్యాయి. రానురాను కళలను తోసివేస్తూ శాస్త్రాలు ప్రముఖ స్థానం ఆక్రమించాయి. భౌతిక సంపదలను సృష్టించడం, సౌకర్యాలను కల్పించడం ఎన్నో శాస్త్రాల ముఖ్య లక్ష్యం అయిపోవడంతో వీటికి పెద్ద పీట వేయవలసి వచ్చింది.

'లోకాస్సమస్తాః సుఖినోభవంతు' అన్న ఆదర్శం కానీ ఆధ్యాత్మిక సంపద కానీ, మానవతా విలువలు కాని వికసించని కొందరు విదేశీయులు వ్యాపార దృష్టితో భారతదేశాన్ని పరిపాలించడంతో అప్పటివరకూ ఉన్న మన కళావైభవం క్షీణదశకు చేరింది. కళమీది మమకారంతో దాన్నే నమ్ముకున్న కొందరు కళాకారులు తమ ఆస్తులు అమ్ముకోవడంతో పాటు పొట్టకూ, బట్టకు కూడా కష్టపడవలసి వచ్చింది. లలిత కళలను ఆదరించే నాథుడే కరువయ్యాడు. కానీ అవి పూర్తిగా నిర్జీవమైపోలేదు. లలిత కళలంటే అందరికీ ఇష్టమైనా, కళానందం మానవ జాతికి సంతృప్తిని, నిండుదనాన్ని ఇచ్చేదైనా, ఆధునిక మానవుడు ఏదో ఒక లలిత కళను నేర్చుకోవడానికిగాని, చూచి, విని అనుభవించడానికి గానీ, ఆనందించి ప్రశంసించడానికి గానీ సమయాన్ని కేటాయించలేకపోతున్నాడు. మానవుడు మానవ యంత్రమౌతున్నాడు. శాస్త్ర సంబంధ మేధస్సు సంపాదించి పైదేశాలకు వెళ్ళి అధిక ధనం సంపాదిస్తే అధికంగా సుఖపడవచ్చునన్న దురభిప్రాయం రాబోయేతరం నరనరాల్లోకి ఎక్కిపోయింది. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేయదుకదా ! 'యథా వృద్ధా తథా బాలాః'

www.careerindia.com

CAREERINDIA

ప్రశ్నలు :

(i) మన దేశాన్ని పరిపాలించిన పరదేశస్థులకున్నది ఏమిటి ?

(అ) మానవతా విలువలు

(ఆ) ఆధ్యాత్మిక దృష్టి

(ఇ) ప్రజలందరూ సుఖంగా ఉండాలన్న ఆదర్శం

(ఈ) వ్యాపార దృష్టి

(ii) శాస్త్రాల ముఖ్య లక్షణం ఏమిటి ?

(అ) భౌతిక సంపద (ఆ) సౌకర్యాల కల్పన

(ఇ) (అ) మరియు (ఆ) (ఈ) పైవేవీ కావు

(iii) సంతృప్తిని, నిండుదనాన్ని అందించేవి

(అ) వ్యాపారాలు (ఆ) సౌకర్యాలు

(ఇ) కళలు (ఈ) శాస్త్రాలు

(iv) వేటిమధ్య అవినాభావ సంబంధం ఉంది ?

(అ) ఆనందం – వ్యాపారం (ఆ) ఆనందం – కళలు

(ఇ) కళాశాలలు – వ్యాపారం (ఈ) విదేశీయులు – మానవతా విలువలు

(v) కాలక్రమంలో జరిగిన మార్పు

(అ) వ్యాపారం సాంకేతికతను వదిలిపెట్టింది

(ఆ) శాస్త్రాలు కళల కంటె ప్రాధాన్యం పొందాయి

(ఇ) కళా దృష్టి మానవుల్లో పెరిగింది

(ఈ) పైవేవీ కావు

(vi) దురభిప్రాయం అంటే

(అ) మంచి అభిప్రాయం (ఆ) చెడు అభిప్రాయం

(ఇ) దూర అభిప్రాయం (ఈ) మేలైన అభిప్రాయం

www.careerindia.com

CAREERINDIA

## విభాగం – బి

2. కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 × 8 = 8**

116 బాపూజీ నగర్, కడప నివాసియైన తులసి/తరుణ్ – జిల్లాలో ప్రబలుతున్న అంటువ్యాధుల గురించి, మరిన్ని సంచార వైద్యశాలల అవసరం గురించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి రాస్తున్నట్లుగా లేఖ.

3. ఈ కింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి **రెండు వందల** పదాల్లో వ్యాసం రాయండి. **1 × 10 = 10**

(i) జలసంరక్షణ

(ii) జాతీయ సమైక్యత

(iii) విజ్ఞాన యాత్రలు

(iv) విద్యార్థులు – సంఘసేవ

## విభాగం – సి

4. ఈ కింది పద్యపాదాన్ని గణవిభజన చేసి దిగువ ప్రశ్నలకీయబడిన జవాబుల్లో సరియైనదాన్ని ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

'కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవు లనేకుల్ సూచుచుండన్ మదో'

(i) పై పాదంలోని గణాలు

(అ) న జ భ జ జ జ ర  (ఆ) మ స జ స త త గ

(ఇ) స భ ర న మ య వ  (ఈ) భ ర న భ భ ర వ

(ii) పై పాదంలో యతిమైత్రి గల అక్షరాలు

(అ) కు – నే  (ఆ) కు – ల

(ఇ) కు – కు  (ఈ) రు – సూ

(iii) పై పాదం ఏ పద్యానికి చెందింది ?

(అ) సీసం  (ఆ) శార్దూలం

(ఇ) కందం  (ఈ) మత్తేభం

(iv) పై పాదం లో మూడక్షరాల గణాలు ఎన్ని ఉన్నాయి ?

(అ) 5  (ఆ) 6

(ఇ) 4  (ఈ) 7



www.careerindia.com

CAREERINDIA

5. కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

(i) వలె, పోలె, రీతి, అట్లు, విధము మొదలైన పోలికను చెప్పే పదాలు వచ్చే అలంకారం

(అ) ఉపమాలంకారం (ఆ) క్రమాలంకారం

(ఇ) అతిశయోక్తి అలంకారం (ఈ) అర్థాంతరన్యాసాలంకారం

(ii) సంగీత, నాట్యములు శ్రోత వీక్షణ తన్మయత్వంబులు – ఇందలి అలంకారం

(అ) క్రమాలంకారం (ఆ) అతిశయోక్తి అలంకారం

(ఇ) ఉపమాలంకారం (ఈ) అర్థాంతరన్యాసాలంకారం

(iii) ముంబాయి నగరంలోని మేడలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అన్న వాక్యంలో –

(అ) ఉపమేయమైన మేడల ఎత్తును మరుగు పరిచారు.

(ఆ) ఆకాశానికి, మేడలకు సంబంధం ఉంది.

(ఇ) ముంబయికి ఆకాశానికి, సంబంధం ఉంది.

(ఈ) వైవన్నీ

(iv) గొప్పవారితో ఉన్న సామాన్యులనూ గౌరవిస్తారు. పూవులతో పాటు దారాన్ని కూడా సిగనెక్కిస్తారు. అన్న వాక్యంలో విశేష విషయం –

(అ) గొప్పవారితో ఉన్న సామాన్యులనూ గౌరవించడం

(ఆ) సామాన్యుల్లో ఉన్న గొప్పవారిని గౌరవించడం

(ఇ) గొప్పవారిని సిగనెక్కించడం

(ఈ) పూవులతో పాటు దారాన్ని కూడా సిగనెక్కించడం

6. కింది ప్రశ్నల కిచ్చిన జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. **4 × 1 = 4**

(i) ప్రథమల మీది పరుషములకు 'గసడదవ' లు బహుళముగానగు – సూత్రానికి ఉదాహరణ

(అ) తల్లిదండ్రులు (ఆ) వాడు చక్రపాణి

(ఇ) వాడుగొట్టె (ఈ) ఇతడు కఠినుడు

(ii) ఔరౌర ఏ సంధి ?

(అ) గసడదవాదేశ సంధి (ఆ) టుగాగమ సంధి

(ఇ) ఆమ్రేడిత సంధి (ఈ) ద్విరుక్త టకార సంధి

www.careerindia.com

CAREERINDIA

(iii) 'కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దాలలోని 'ఱడ' లకు అచ్చు పరంబైనపుడు ద్విరుక టకారంబగు' - ఈ సూత్రానికి ఉదాహరణ

(అ) నిట్ట నిలువు (ఆ) చిట్టచివర

(ఇ) కట్టెదుట (ఈ) పైవన్నీ

(iv) టుగాగం అంటే

(అ) టుక్ శత్రువు వలే రావడం (ఆ) ట్ మిత్రునివలే రావడం

(ఇ) ట్ శత్రువు వలే రావడం (ఈ) టు పదంలో కలిసిపోవడం

7. కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థం రాసి సొంత వాక్య ప్రయోగం చేయండి. **2 × 2 = 4**

(i) ఆరు నూరైనా

(ii) కాలధర్మం చెందు

(iii) పెదవి విరుచు

(iv) నిమ్మకు నీరెత్తినట్టు

8. కింది సామెతల్లో **రెండింటికి** అర్థాలు రాయండి. **2 × 1 = 2**

(i) పిట్టకొంచెం కూత ఘనమన్నట్లు

(ii) రొట్టె విరిగి నేతిలో పడ్డట్లు

(iii) పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ

(iv) ఆడబోయిన తీర్థమెదురైనట్లు

9. కింది వానికి సరైన పర్యాయ పదాల్ని ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) రుగ్మత

(అ) రుతువు, రోగం (ఆ) రోత, పాత

(ఇ) వ్యాధి, జబ్బు (ఈ) వాతం, వార్ధక్యం

(ii) చేయి

(అ) సంజ్ఞ, సైగ (ఆ) క్రియ, పండుగ

(ఇ) హస్తము, కరము (ఈ) తొండము, కిరణము

www.careerindia.com

CAREERINDIA

## విభాగం – డి

10. కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబివ్వండి. **1 × 4 = 4**

(i) మహోన్నతులైన స్త్రీల విశేషాలు సేకరిస్తున్న సందర్భంలో సంపాదకులు పొందిన అనుభూతులు ఏంటి ?

(ii) గోరంత దీపాలు అందించే సందేశం ఏమిటి ?

11. కింది వానిలో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి. **1 × 2 = 2**

(i) చిత్రగ్రీవం చీమను చంపిన విధం తెల్పండి.

(ii) రచయిత్రులు సంకలనం చేసిన పుస్తకానికి మహిళావరణం అనే పేరు సరిపోతుందని మీరు భావిస్తున్నారా ! ఎందుకు ?

12. కింది వానిలో **రెండింటికి** అర్థ సందర్భాల్ని రాయండి. **2 × 3 = 6**

(i) ఒళ్ళంతా ముక్కు, చిన్నపాటి శరీరం, స్వల్పంగా కంపిస్తున్న శరీరం.

(ii) ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలుచుకుంటే మా గుండెలు బరువెక్కాయి

(iii) దాని దుంపదెగ ! ఆ అభిమానం మరీ ఎక్కువైపోతుంది.

(iv) ఆ రకంగా వాళ్ళ జ్ఞాపకాలు మనలో ఎక్కువ కాలం ఉంటాయని మా ఉద్దేశం.

13. కింది వానిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం రాసి తాత్పర్యాలను పేర్కొనండి. **1 × 8 = 8**

(i) పట్టుగ నీశ్వరుండుతనపాలిటనుం డివు డిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనజేసి యన్నమున్
పెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మి బొందుఁ దరిగొండ నృసింహ! దయాపయోనిధీ !

(ii) ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే ? లెస్స ! శాంతుండవే
నీ కంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్

CAREERINDIA

14. కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) మాణిక్య వీణలో కవి వేటిని శుభదినాలన్నాడు ?

(ii) భిక్ష పాఠం ఆధారంగా కోపం మనిషి విచక్షణను నశింపజేస్తుంది అన్న విషయం వివరించండి.

15. కింది వానిలో **రెండింటికి** అర్థ సందర్భాల్ని రాయండి. **2 × 3 = 6**

(i) మాయింటికిం కుడువ రమ్ము.

(ii) అభ్యుదయం కాని ఆచారతతి యేల ?

(iii) కట్టలు కట్టుకొని దూసుకొని పోయి కట్టుకొని పోయేదేమిటని ?

(iv) సత్కార్యములన్ చేయగా అనువౌ బుద్ధి యొసంగుమీ

16. కింది వానిలో **రెండింటికి** వ్యాస రూప సమాధానం రాయండి. **2 × 5 = 10**

(i) రామ సుగ్రీవుల మైత్రిని విశదపరచండి.

(ii) సీతాన్వేషణకు హనుమంతాదులు ఎలా సిద్ధపడ్డారు ?

(iii) సీతాదేవి గుణశీలాల్ని విశదపరచండి.

(iv) హనుమంతుడు లంకాదహనం గావించిన విధం వర్ణించండి.

www.careerindia.com